ప్రజాశక్తి

మంగళవారం 29 ఏప్రిల్ 2025

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



పారిశుద్ధ్య పనులు పర్యవేక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు :నగర పాలక సంస్థ పరిధిలోని సంతపేట మార్కెట్ ప్రాంగణం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ నందన్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ సోమవారం సంతపేట, రైల్వే ఫీడర్స్ రోడ్, అనంతరం 12వ డివిజన్ చింతారెడ్డి పాలెం పరిసర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన డ్రైను కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత క్రమం తప్పకుండా జరపాలని సూచించారు. అవసరమైన అన్ని ప్రాంతాల్లో డ్రైను కాలువల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. రైల్వే ఫీడర్స్ రోడ్డు ప్రాంతం లో గోడలపై అంటించిన పోస్టర్లను వెంటనే తొలగించి గోడలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, రెవెన్యూ విభాగం, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ఉన్నారు.

దళారుల చేతిలో దగాపడ్డ రైతన్న..!

నెల్లూరు జిల్లాలో దళారుల చేతిలో రైతన్నలు దగా పడ్డారు.. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందకపోవడంతో దళారులు, మిల్లర్లకు తక్కువ ధరకే ధాన్యం తెగనమ్ముకున్నారు.. ఖరీఫ్ సీజన్‌లో 2.5 లక్షల టన్నులు కొనుగోలు చేస్తామని టార్గెట్ పెట్టుకున్న ప్రభుత్వం కేవలం 74 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసింది. జిల్లా వ్యాపితంగా ఖరీఫ్‌లో సుమారు 7 లక్షల ఎకరాల్లో పంట సాగుచేశారు. సుమారు 17 లక్షల టన్నులు దిగుబడి వచ్చింది. ప్రభుత్వం పుట్టి రూ 19,720 మద్దతు ధర ప్రకటించింది. జిల్లా వ్యాపితంగా 300 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, కొనుగోలు ప్రారంభించినా ప్రభుత్వం చతికిలపడింది.మార్చి 31 నాటికి కేవలం 74 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసింది. రైతులు 24 గంటల్లోనే నగదు చెల్లిస్తామని ప్రకటించినా ఇప్పటికీ కొందరు రైతులకు నగదు పడలేదని తెలుస్తోంది. రైతుల అవసరాలు , ఇబ్బందుల గుర్తించి పెద్ద ఎత్తున దళారులు కొనుగోలు చేశారు. పుట్టి కేవలం రూ 16 వేలకే కొనుగోలు చేశారు.ఈ నేపథ్యంలో జిల్లాలోని రైతాంగం పెద్ద ఎత్తున నష్టపోయారు.

- ◆ప్రభుత్వ లక్ష్యం ఘనం..ఆచరణ అంతంత మాత్రం
- ◆74 వేల టన్నులే కొనుగోలు
- ◆దళారులు, మిల్లర్లకు తక్కువ ధరకే విక్రయాలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకుంటాం.. మద్దతు ధర ప్రకటిస్తామని చెబుతోన్న మాటలు నీటి మూటలుగానే మిగిలాయి. గతంలో జిల్లాలో పెద్ద ఎత్తున ఆర్‌బికె, సివిల్ సప్లై ఎఫ్‌సిఐ కేంద్రాల ద్వారా పెద్దఎత్తున ధాన్యం కొనుగోలు చేసేవారు గత నాలుగేళ్ల నుంచి ఇది పడకేసింది. నాలుగేళ్ల నుంచి ప్రభుత్వానికి రేషన్‌బియ్యం, హాస్టళ్లు ఇతర అవసరాలకు ఉపయోగపడే లెవీని ప్రభుత్వం స్వీకరించడం లేదు. గత ఏడాది జులై నుంచి కేంద్ర ప్రభుత్వం బియ్యం ఎగుమతులను నిలిపేసింది. బియ్యం ధరలు మార్కెట్లో రోజు రోజుకు పెరిగి పోతున్నాయి. ధాన్యం ధరలు రోజు రోజుకు పడిపోతున్నాయి. ఈ రహస్యం అర్థం కాక రైతులు అయోమయానికి గురైవుతున్నారు. ప్రభుత్వ ప్రకటించిన మద్దతు ధరకంటే తక్కువకు కొనుగోలు చేయడానికి దళారులు కొనుగోలు చేశారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ధాన్యం కొనుగోలుకు శ్రీకారం చుట్టకుంటే రైతులకు ఈ పరిస్థితి వచ్చేది. ..రైతు పండించిన పంట సకాలంలోనే చేతికొచ్చింది. మెట్ట ప్రాంత రైతులు ఉదయగిరి, సీతారాపురం, మర్రిపాడు, వరిగుంటపాడు, వింజమూరు, దత్తలూరు వంటి ప్రాంతాల్లో ఈ ఏడాది ఎర్ర జగిద్యాల (మసూర) రకం సాగు చేశారు. ప్రతి ఏడాది మంచి ధర వస్తుండడంతో ఈ ఏడాది దానిని రైతులు పెద్ద ఎత్తున సాగుచేశారు.

జిల్లా వ్యాపితంగా ఏగ్రేడ్ రకం కెఎన్‌ఎం, సుఫర్ లెస్, బిపిటి తోపాటు 1001 రకం సుమారు 7 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. జిల్లా వ్యాపితంగా ప్రభుత్వం 300 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. సుమారుగా 2.50 లక్షల టన్నులు కొనుగోలు చేసేలా లక్ష్యం పెట్టుకున్నారు. ప్రభుత్వం ఈ ఏడాది రూ 19720 మద్దతు ధర

ఇటీవల ధాన్యం విక్రయం కోసం పది రోజులు రోడ్డుమీదే ఉన్న ధాన్యం

ప్రకటించింది. జిల్లా వ్యాపితంగా కొనుగోలు ప్రారంభించారు. అందులో అనేక ఇబ్బందులు వచ్చాయి. ధాన్యాన్ని ప్రభుత్వం సరిగా కొనుగోలు చేయక "పోవడంతో కృష్ణ, చెన్నయ్ రైసు మిల్లలకు, దళారులకు అమ్ముకున్నారు. ప్రభుత్వ మద్దతు ధర కాకుండా కేవలం రూ 16 వేలకే పుట్టి ధాన్యం అమ్ముకున్నారు. మార్చి 31 నాటికి ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం మూసివేసింది. అధికారిక లెక్కల ప్రకారం కేవలం 74 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసింది. 17 లక్షల టన్నుల ధాన్యంలో కేవలం ప్రభుత్వం 74 వేల టన్నులు మాత్రమే కొనుగోలు చేసింది. మిగిలింది దళారులకు, మిల్లర్లకు రైతులు తక్కువ ధరకే విక్రయించుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. పుట్టికి కనీసం రెండు, నుండి మూడు వేల నష్టపోయి రైతులు అమ్ముకోవాల్సి వచ్చిందని చెబుతున్నారు. మద్దతు ధర రాకపోగ ఖర్చులు బారీగా పెరిగిపోయాయి. ఒక ఎకరా సాగుచేయడానికి సుమారుగా రూ 26,500 ఖర్చు చేశారు. . గతంలో ఎకరానికి 4 పుట్లు వస్తుండగా , ఈ ఏడాది రూ 2.5 పుట్లు మాత్రమే దిగుబడి వచ్చినట్లు రైతులు చెబుతున్నారు. వాతావరణంలో వచ్చిన ప్రతికూల పరిస్థితులు, తెగుళ్లు, ఇలాంటి స్థితి వచ్చిందని రైతులంటన్నారు. కూలీలు రేట్లు, డీజిల్ ధరలు, పెరుగుదలతోపాటు, మద్దతు ధర లబించడం లేదు. ఎకరా పొలం దున్నడున్నదానికి రూ 7000, నాట్లు వేయ డానికి రూ 7000, కోతకు రూ 1700, యూరియా రెండు బస్తాలు రూ 700, స్ప్రే మందు రూ 1000, కలుపుకు రూ 2500, వరి కోత కు రూ 3500,ఖర్చు చేస్తున్నారు. ఒక ఎకరానికి రూ 26,200 పెట్టుబడి పెడుతున్నారు.

మాట నిలబెట్టుకోలేకపోయిన ప్రభుత్వం

రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది సుమారు మూడు వందల ఆర్‌బికె కేంద్రాల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తామని ఇటీవల జాయింట్ కలెక్టర్ కార్తీక్ ప్రకటించారు. గతంలో ప్రభుత్వమే పెద్ద ఎత్తున కొనుగోలు చేసేది. లెవీ కోసం మిల్లర్లకు ఆదేశ లిచ్చేది. రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాల నుండి లెవీ బియ్యాన్ని జిల్లాలో కొనుగోలు చేయడం లేదు. శ్రీకాకుళం, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కృష్ణ జిల్లాల నుండి రేషన్ షాపులు,హాస్టళ్లకు తెప్పిస్తుంటుంది. ఈ విధానాన్ని పక్కన పెట్టి ఇక్కడే ధాన్యం కొనుగోలు చేస్తారని ప్రకటించింది. ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం పుట్టి రూ 19,720 ప్రకటించింది.కొనుగోలు చేస్తామని చెప్పిన ధాన్యం కొనుగోలు చేయలేకపోయింది. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతు ఖాతాల్లో నగదు జమచేస్తామని ప్రకటించింది. నెల రోజులు అవుతున్నా కొందరు రైతులకు నగదు రాలేదని తెలుస్తోంది. సంగం మండల కేంద్రంలో రైతు అనీల్‌కుమార్‌రెడ్డి నెల రోజులు క్రితం ధాన్యం విక్రయించారు. ఆయనకు రూ 3 లక్షల రావాల్సి ఉండగా, ఇంకా అందలేదు సంగం మండలం కోల గట్లు గ్రామానికి చెందిన రైతు పోలయ్య ఎనిమిది ఎకరాల్లో సాగుచేశారు. పెరమన ఆర్‌బికె కేంద్రం నుండి సంగం సొసైటీకి 443 బస్తాలు ధాన్యం విక్రయించారు. రూ 4 లక్షలు రావాల్సి ఉండగా వివిద కారణాలతో వాయిదా వేస్తున్నట్లు తెలిపారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుపై

అనుచిత వ్యాఖ్యలను ఖండించండి..!

ప్రజాశక్తి-నెల్లూరు : ఉండి నియోజకవర్గంలో పేదల ఇళ్లను దౌర్జన్యంగా కూల్చివేయడాన్ని ప్రశ్నించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పై డిప్యూటీ స్పీకర్ రఘురామ కష్ణంరాజు అనుచిత వ్యాఖ్యలను చేయడాన్ని ఖండిస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలో నిరసన ర్యాలీ, ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఉండి నియోజకవర్గంలో పేదల ఇళ్లను దౌర్జన్యంగా కూల్చివేయడం, నష్టపరిహారం ఇవ్వకుండా పునరావాసం కల్పించకుండా చేయడం అన్యాయమని ప్రశ్నించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పై అనుచిత వ్యాఖ్యలు చేసి అహంకారపూరితగా ధోరణితో మాట్లాడిన ఉండి నియోజకవర్గ ఎంఎల్‌శ్రీ, డిప్యూటీ స్పీకర్ రఘురామకష్ణమరాజు వైఖరిని సిపిఎం జిల్లా కమిటీ తప్పుపట్టింది. డిప్యూటి స్పికర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ సిపిఎం జిల్లా కార్యాలయం నుండి అన్నపూర్ణ అపార్ట్మెంట్ మీదుగా మినీ బైపాస్ లోని జ్యోతిరావు పూలే విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పేదల ఇల్లు కూల్చడం అన్యాయమని,

పూలే బొమ్మ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

నష్టపరిహారం పునరావాసం కల్పించాలని, తక్షణమే డిప్యూటీ స్పీకర్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ నినదించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు విద్యార్థి దశ నుండి ఉన్నత విలువలు, సైదాంతిక రాజకీయ విలువలు కలిగిన వ్యక్తిగా జీవితాన్ని గడుపుతున్నారన్నారు. స్వార్థాలకు పార్టీలను మారుస్తూ నైతిక విలువలు కోల్పోయి జీవితాన్ని గడుపుతున్న ఉండి ఎంఎల్‌ఎ రఘురామకష్ణను రాజు పేదల ఇళ్లను అధికార దర్పంతో దౌర్జన్యంగా కూల్చివేయడం అన్యాయమన్నారు. నిరుపేదల ఇళ్లను కూల్చివేసే సమయంలో ప్రభుత్వం నష్టపరిహారం అందజేయడం, లేదా పునరావాసం కల్పించే చర్యలు తీసుకోకుండా కూల్చివేయడం దారుణమన్నారు. నిరుపేదల ఇళ్లను అన్యాయంగా కూల్చివేసి ప్రగల్బాలు పలుకుతున్నా రన్నారు. దీనిని ప్రశ్నించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పై ఇష్టానుసారంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం రఘు రామకృష్ణంరాజు అహం కారిపూరితమైన వైఖరికి నిదర్శన మన్నారు. దీనిని బలపరుస్తున్న కూటమి ప్రభుత్వం ఫలితం అనుభవించక తప్పదన్నారు. తక్షణమే అతని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావుకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎమ్.మోహన్ రావు, మాదాల వెంకటేశ్వర్లు, గోగుల శ్రీనివాసులు, పుల్లయ్య, రెహానా బేగం, జిల్లా కమిటీ సభ్యులు కొండా ప్రసాద్, జి నాగేశ్వరరావు, షేక్.మస్తాన్ బి,అజీజ్,పెంచలయ్య, దయాకర్,శేషయ్య, గౌస్, కె. పెంచల నరసయ్య,అన్వర్, అల్లాడి గోపాల్,అంకయ్య ఉన్నారు.

డిసిసిబి చైర్మన్‌గా 'మెట్టుకూరు'

'ఆనం' సన్నిహితునికి అవకాశం - ఎంపి, ఎంఎల్‌ఎల సిఫార్సు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జిల్లా సహకార సంఘం బ్యాంక్ (డిసిసిబి) చైర్మన్‌గా ఆనం రామనారాయణరెడ్డి ముఖ్య సన్నిహితులు మాజీ డిసిసిబి చైర్మన్ మెట్టకూరు ధనంజయరెడ్డికి మళ్లీ అవకాశం వచ్చింది. నామినేటెడ్ పోస్టుల భర్తీలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో పది సంఘాల చైర్మన్లు ప్రకటించారు. ధనంజయరెడ్డి అనంతసాగరం మండలం, లింగంగుంట గ్రామానికి చెందిన వ్యక్తి. గతంలో కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వంలో రెండు సార్లు డిసిసిబి చైర్మన్‌గా పనిచేశారు. ఇటీవల వైసిపి నుంచి టిడిపిలో చేరారు. ఆనం రామనారాయణరెడ్డి విజయం కోసం తనవంతు కృషిచేశారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు హామీ ఇవ్వడంతోపాటు, ఆనం రామనారాయణరెడ్డి గట్టిగా చెప్పడంతో ఆయనకు ఈ పదవి దక్కినట్లు తెలుస్తోంది. ధనుంజయరెడ్డి పేరును సిఫార్సు చేస్తూ జిల్లాలోని మంత్రులు, ఎంపి, ఎంఎల్‌ఎలు అందరూ లేఖలు ఇచ్చినట్లు తెలిసింది. డిసిసిబి చైర్మన్‌గా కావలి వాసి మాలేపాటి సుబ్బానాయుడు పేరు కొంత వినిపించింది. అప్పటికే జిల్లా నాయకత్వం అంతా ధనుంజయరెడ్డికే సిఫార్సు చేసినట్లు సమాచారం. కావలి ఎంఎల్‌ఎ కావ్య కృష్ణారెడ్డికి, సుబ్బానా యుడుకు వివాదాలున్నాయి .అయినప్పటికీ పోయేదేమి లేనట్లు కొన్నిసార్లు సుబ్బానాయుడు పేరు జిల్లా సమన్వయ కమిటీలో సూచించారు. ధనంజయరెడ్డికి అవకాశం రావడంతో ఆయన అనుచరులు, అభిమానులు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు.

ఎం. ధనుంజయరెడ్డి

డిసిఎంఎస్ చైర్మన్‌గా 'గొనుగోడు'

డిసిఎంఎస్ చైర్మన్‌గా గొనుగోడు నాగేశ్వరరావు ఎంపిక య్యారు. ఆయన ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గానికి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు. ఆయనకు పలవురు అభినందనలు తెలిపారు.



గొనుగోడు నాగేశ్వరరావు

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి -నెల్లూరు : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని అధికారులను జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ ఆదేశించా రు.సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులతో కలసి నిర్వహించి పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జెసి మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరిం చాలన్నా రు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్న దష్ట్యా, మానవత్వం తో కూడిన పరిష్కారానికి కషి చేయాలన్నారు. కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 455 అర్జీలు అందాయి.డిఆర్ఓ ఉదయభాస్కర్ , జడ్పీ డిప్యూటీ సీఈవో మోహన్ రావు పలువురు జిల్లా అధికారులు ఉన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్

ఎస్‌పి కార్యాలయంలో.. : నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో 115 మంది బాధితుల నుంచి ఫిర్యాదలు స్వీకరించామని ఎస్‌పి జి.కృష్ణకాంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు.'డిటిసి డిఎస్‌పి గిరిధర్ , ఉమెన్ పోలీసు స్టేషన్ డిఎస్‌పి చెంచు రామారావు , లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్‌బి–2 సిఐ శ్రీనివాసరెడ్డి కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి వలేటివారిపాలెం

రోడు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన మండల కేంద్రమైన వలేటివారిపాలెం జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం5 గంటల సమయంలో జరిగింది. ఈ ప్రమాదంలో మండలంలోని అత్తింటి వారి పాలెం గ్రామానికి చెందిన కొల్లూరి మాధవరావు (47) అక్కడికక్కడే మతి చెందాడు స్థానిక ఎస్ఐ మరిది నాయుడు కథనం ప్రకారం మతుడు మాధవరావు తో పాటు తన్నీరు వెంకటేశ్వర్లు కుంచాల నరసింహ బైక్‌పై అత్తంటివారిపాలెం నుంచి పామూరు వెళ్తుండగా వలేటివారిపాలెంలోని జాతీయ రహదారి వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మాధవరావు అక్కడికక్కడే మతి చెందగా వెంకటేశ్వర్లు నరసింహములకు స్వల్ప గాయాలయ్యాయి. మాధవరావు కు ఒక అమ్మాయి అబ్బాయి ఉన్నారు. మాధవరావు మతితో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై మరిది నాయుడు సంఘటనా స్థలానికి వెళ్లి మతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని కందుకూరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

మండలంలోని కొత్త కొండసముద్రం నుండి పాతూరుకు వచ్చే దారిలో జామాయిల్ తోటలలో సమస్యాత్మకంగా ఉన్న విద్యుత్ తీగలకు విద్యుత్ శాఖ సిబ్బంది సోమవారం మరమ్మత్తులు నిర్వహించారు. సోమవారం ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన "విద్యుత్ సమస్యలు పరిష్కరించరూ" వార్తకు అధికారులు స్పందించారు. గత కొన్ని రోజులుగా జామాయిల్ తోటలో సమస్యాత్మకంగా ఉన్న విద్యుత్ తీగలను విద్యుత్తు శాఖ ఏఈ మధుబాబు ఆదేశాల మేరకు సిబ్బంది సోమవారం సాయంత్రం కొత్తకొండసముద్రం చేరుకొని సమస్యను పరిష్కరించారు. జమాల్ తోటలో ఉన్న విద్యుత్ స్తంభాలను సరిచేసి తీగలను పైకి లాగి రైతులకు ఇబ్బంది లేకుండా తాత్కాలికంగా మరమ్మత్తులు నిర్వహించారు. సమస్యపై వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ అధికారులకు ప్రజలు కతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ శాఖ సిబ్బంది ఎం శ్రీనివాసులు, జి నాగార్జునరెడ్డి, తదితరులు ఉన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి-ఉలవపాడు +మండలంలోని మన్నేటికోట గ్రామంలో ఏర్పాటు చేయనున్న 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి సోమవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని 4 నెలల్లో పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. సూర్య ఘర్ పథకం కింద ప్రతి నియోజక వర్గంలో 10 వేల ఇళ్లకు సోలార్ విద్యుత్ అందించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. దేశంలో ఎక్కడ ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నామన్నారు. 30 వేల కోట్లు పెన్షన్లకు ఖర్చు పెడుతున్నామన్నారు. మే 2వతేదీన ప్రధాన మంత్రి అమరావతి పనులు ప్రారంభించేందుకు వస్తున్నారన్నారు. దేశంలో రాజధాని లేని రాష్ట్రం ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమే అని అన్నారు. గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేసిందన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సబ్ స్టేషన్ నిర్మాణంతో చుట్టు పక్కల గ్రామాల వారికి విద్యుత్ ఇబ్బందులు లేకుండా ఉపయోగ పడుతాయన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో మద్యం స్కామ్ అతిపెద్ద స్కాం అన్నారు. మన్నేటికోట సర్పంచి పులివర్తి. బసవయ్య నాయుడు, విద్యుత్ శాఖ ఈఈ కట్ట. వెంకటేశ్వర్లు, కందుకూరు నియోజకవర్గం డివిజనల్ ఇంజనీర్ నాగేశ్వరరావు, టిడిపి అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు, ఆత్మకూరు సర్పంచ్ నాళం గోవిందమ్మ, బెల్లంకొండ కృష్ణ, అమరనేని రాములు, బొడ్డు ప్రసాద్ ఉన్నారు.

సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేస్తున్న మంత్రి గొట్టిపాటి

టిడిపిలో 100 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-ఉలవపాడు : ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు మద్దతుగా ఉలవపాడు మండలం, బద్దిపూడి గ్రామం నుంచి కూనం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో 100 కుటుంబాలు రాష్ట్ర మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని రంగాలలో పథంలో తీసుకెళుతున్నారన్నారు. సంక్షేమ పథకాలు చూసి వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీ వైపు అడుగులు వేస్తున్నారని తెలియజేశారు.ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పథంలో రాష్ట్రం దూసుకుపోతుంది" అని చెప్పారు. ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీలో చేరిన నాయకులకు స్వాగతం పలుకుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కందుకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.. కూనం రాఘవరెడ్డి మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. వారు నాయకులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు,

పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు : నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో తాగునీటి కుళాయి పన్నులను విధిగా వసూలు చేయాలని అధికారులు, సచివాలయ కార్యదర్శులను కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. వారాంతపు సమీక్షలో భాగంగా ఇంజనీరింగ్, హౌసింగ్, టిడ్కో విభాగాలతో కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విధులలో ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొనాలని, అలసత్వం వహించరాదని సూచించారు. ప్రతి ఒక్క అమెనిటీస్ కార్యదర్శి ఉదయం 6 గంటలకు క్షేత్రస్థాయిలో ఉండి తాగునీటి సరఫరాను పర్యవేక్షించాలని సూచించారు.సచివాలయ పరిధిలోని తాగునీటి కుళాయి కనెక్షన్లు, విద్యుత్ వీధిదీపాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు..ఇంజనీరింగ్ విభాగం ఎస్. ఈ. రామ్ మోహన్ రావు, నగరపాలక సంస్థ, హౌసింగ్ విభాగాల డి.ఈ.ఈ లు, ఏ.ఈ లు, సూపరింటెండెంట్ నరేంద్ర ఉన్నారు.

వేసవి శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు శాఖా గ్రంధాలయంలో సోమవారం నుంచి వేసవి శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. శ్రీవారి సేవా సమితి నేత ఎవిఆర్ మూర్తి,శ్రీ చైతన్య స్కూల్ హిందీ పండిట్ సిహెచ్ సుబ్బారావు, గ్రంథ పాలకురాలు పి నాగరాజుని సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. శిక్షణ తరగతుల్లో భాగంగా 40 రోజులు విద్యార్థులు పాల్గొనాలని చివరి రోజున బహుమతులు ఇవ్వడం జరుగుతుందని ఏ వి ఆర్ మూర్తి, సుబ్బారావు తెలిపారు. కథలు చదివించడం, చెప్పించడం ,డ్రాయింగ్ ,స్పోకెన్ ఇంగ్లీష్ ,క్విజ్ ,క్రాఫ్టింగ్ మొదలగు తరగతులు జరుగుతాయని విద్యార్థులకు వివరించారు.

'మన మిత్ర' యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి -నెల్లూరు :రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన "మనమిత్ర" వాట్సాప్ గవర్నెన్స్ యాప్ ద్వారా మున్సిపల్ సేవలను సులభత రంగా అందుకోవచ్చని, యాప్ ను ప్రజలంతా సద్విని యోగం చేసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచిం చారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాల యంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మంది రంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరిం చారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ పద్మజ, మేనేజర్ ఇనాయతుల్లా ఉన్నారు.

83 మంది ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు పట్టణం ఉప్పుచెరువు రోడ్డు లో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు,ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మెగా జాబ్ మేళా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కళాశాల ప్రిన్సిపల్ షేక్ రియాజుద్దీన్ మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో ఫాక్స్ కాన్ ప్రైవేట్ లిమిటెడ్, వైయస్ కే ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, టీవీఎస్, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్ మొదలగు 16 ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయన్నారు. మొత్తం ఈ జాబ్ మేళాకు 208 నిరుద్యోగ యువత హాజరు కాగా వారిలో ప్రతిభ కనబరిచిన 83 మంది ఉద్యోగాలకి ఎంపికయ్యారు. నిరుద్యోగ యువత ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ,జిల్లా నైపుణ్యాభివద్ధి సంస్థ అధికారి షేక్ అబ్దుల్ ఖయ్యూం కోరారు. జాబ్ మేళాకు ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. కావున ఎమ్మెల్యేకి కళాశాల తరపున కతజ్ఞతలు తెలిపారు.

కేబులు వేశారు.. గుంతలు పూడ్చడం మరిచారు..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని అనేక ప్రాంతాలలో భూమిలో కేబుల్ వేయడానికి గుంతలు తీసి కాంట్రాక్టర్ వదిలి వెళ్ళడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భూమిలో కేబులు వేసేందుకు వ్యాపార సముదాయాలు తో పాటు నివాస గహాల ఎదురుగా పెద్ద పెద్ద గుంటలు తీశారు. గుంటలు తీసిన సందర్భంగా మంచినీటి పైప్ లైన్లు పగలగొట్టారు. దుకాణాల, ఇళ్ల యజమానులతో సంబంధం లేకుండా ఇష్టానుసారం గుంటలు తీసి వాటిని పూడ్చకుండానే వెళ్ళిపోయారు. ఆ గుంటల్లో రాత్రి వేళల్లో ప్రజలు పడి గాయాల పాలవుతున్నారు. కేబుల్ పనులు కోసం గుంటలు తీసే సందర్భంలో మంచినీటి పైపులు ధ్వంసం చేశారు. యజమానులు ఇదేమిటని నిలదీయగా వాటిని తామే రిపేర్లు చేస్తామని చెప్పి అక్కడి నుండి జారుకున్నారు.అతరువాత ఫోన్ చేసి యజమానులు అడిగితే తాము ఖర్చులు భరిస్తామని చెప్పి తీరా అంత ఇవ్వలేము,ఇంత ఇవ్వలేమటున్నారు. సెల్ఫోన్ కంపెనీల కేబుల్ కోసం నిర్మించిన గుంటలను వదిలేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు పట్టించుకోవటం లేదు. సెల్ఫోన్ కంపెనీల కోసం కేబుల్ నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు చేతుల దులుపుకొని వెళ్లడం వల్ల అనేకమంది ఇళ్లలోకి వెళ్ళడానికి వీలు కాకుండా గుంటలు అడ్డంగా ఉన్నాయి. పైప్ లైన్ పగిలిపో వడంతో నీళ్ల రోడ్లపై ప్రవహిస్తున్నాయి.దీనివల్ల ప్రజలకి తీవ్ర అసౌకర్య కలుగుతుంది.

స్తంభాలు వేయాలని వినతి

ప్రజాశక్తి - లింగసముద్రం : గ్రామంలో ఉన్న విద్యుత్ స్తంభాల సమస్యను పరిష్కరించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు,టిడిపి సీనియర్ నాయకులు నీలం బ్రహ్మారెడ్డి కోరారు.సోమవారం ఉలవపాడు మండలంలోని మన్నేటికోట గ్రామానికి విచ్చేసిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు సహకారంతో బ్రహ్మారెడ్డి కలిసిన సమస్యను వివరించారు. .వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడారు. తిమ్మారెడ్డి పాలెం గ్రామంలో ఉన్న సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.బ్రహ్మారెడ్డి మాట్లా డుతూ తమ గ్రామంలో ఉన్న సమస్యను శాసనసభ్యులు నాగేశ్వరరావు సహకారంతో మంత్రి దష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించారని తిమ్మారెడ్డి పాలెం గ్రామ ప్రజలు తరపున మంత్రికి కతజ్ఞతలు తెలిపారు.

మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

'ఉగ్ర'దాడిని ఖండిస్తూ భారీ ర్యాలీ

ప్రజాశక్తి-కందుకూరు : కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ కందుకూరు పట్టణంలో ముస్లిములు కొవ్వొత్తుల ర్యాలీని సోమవారం రాత్రి భారీ ఎత్తున నిర్వహించారు. హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ సాగింది. ఈ ర్యాలీ కందుకూరు పట్టణ ప్రధాన వీధుల్లో కొనసాగింది. ఉగ్రవాదులు దాడిని దేశంపై దాడిగా చూడాలని.. కొందరు దీనికి మతం రంగు పులుము తున్నారన్నారు. మతాలకు అతీతంగా ఈ దాడిని సమైక్యంగా ఖండించాల్సిన అవసరముందని ముస్లిం పెద్దలు ఈ సందర్భంగా చెప్పారు. ఉగ్రవాదుల దాడిలో ముస్లిములు కూడా చనిపోయారని, అనేకమంది ప్రాణాలను ముస్లిములు కాపాడడం జరిగిందన్నారు .దీనిని ముస్లింలకి వ్యతిరేకంగా ప్రచారం చేయడాన్ని వారి ఖండించారు.ఉగ్రవాదులు చేసిన అరాచకాన్ని ఎవరూ కూడా సహించరని దీనిని ముక్తకంఠంతో ఖండిస్తారని చెప్పారు. ర్యాలీ కందుకూరు పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో మానవహారంతో ముగించారు.

వీరబ్రహ్మాం మృతి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ ప్రెసిడెంట్, బ్రహ్మంగారి గుడి స్థలం కమిటీ అధ్యక్షుడు. మధిర వీర బ్రహ్మం అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. స్కందపురి ఎన్‌టిఆర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు, కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు పిడికిటి.వెంకటేశ్వర్లు టిడిపి నాయకులు చిలకపాటి మధు, . బెజవాడ ప్రసాద్, విశ్వబ్రాహ్మణ. స్వర్ణకార సోదరులు వీరబ్రహ్మం మృతికి సంతాపం తెలిపారు.వారు వీరబ్రహ్మం అంతిమయాత్రలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం

కావలెను JOB VACANCY

ప్రముఖ అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి దినపత్రికలో ఈ క్రింది మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు ఆసక్తికలిగిన అభ్యర్థులు కావలెను

పని చేయవలసిన మండలాలు

- నెల్లూరు టౌన్
- నెల్లూరు రూరల్
- ముత్తుకూరు
- మనుబోలు
- వెంకటాచలం
- పొదలకూరు
- కలువాయి
- చేజర్ల
- కావలి రూరల్

అర్హత: ఏదైనా పత్రికలో పనిచేసిన అనుభవం, స్థానిక అంశాలపట్ల అవగాహన చొరవ కలిగిన వారికి ప్రాధాన్యం...

ఇంటర్వ్యూ తేది: 02-05-2022 శుక్రవారం ఉదయం 10 గం॥ల నుండి మధ్యాహ్నం 1 గం॥ల వరకు

సంప్రదించవలసిన చిరునామా...

ప్రజాశక్తి జిల్లా కార్యాలయము

అపోలో హాస్పిటల్ ఎదురుగా డా॥ జెట్టి శేషారెడ్డి విజ్ఞానకేంద్రం, నెల్లూరు.

ఫోన్ : 94900 99244, 274, 276.

సిఎం పర్యటనను విజయవంతం చేయండి

- సిఎం రూట్‌మ్యాప్‌ను ప్రకటించిన మంత్రి ఆనం - ఆత్మకూరులో అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

జిల్లా, మండలస్థాయి అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి ఆత్మకూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచించారు. సోమవారం సిఎం ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, కలెక్టర్ ఆనంద్, ఎస్‌పి కృష్ణకాంత్ అధికారులతో కలిసి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో మంత్రి ఆనం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు మే 1వ తేదీ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఆత్మకూరులో సిఎం పర్యటిస్తారని తెలిపారు. ఆత్మకూరు బిసి బాలికల గురుకుల పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు చేరుకుని అక్కడి నుంచి నేరుగా 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎంఎస్‌ఎంఇ పార్కుకు సిఎం చేరుకుంటారని, అక్కడ పైలాన్ ఆవిష్కరణ అనంతరం బస్సులో ఎంఎస్‌ఎంఇ పార్కును సందర్శిస్తారని తెలిపారు. అక్కడ నుంచి నెల్లూరు పాలెం సమీపంలోని గిరిజన కాలనీ లేదా బీసీ కాలనీకి చేరుకుని నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లను సిఎం అందిస్తారని తెలిపారు. ఆ కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితి తెలుసుకొని, వారి జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రభుత్వం తరఫున ఆలోచన చేస్తారన్నారు. కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని నారంపేట ఎంఎస్‌ఎంఇ పార్క్ నుంచి పింఛన్లు పంపిణీ చేసే కాలనీకి మధ్యలో ఎక్కడైనా భవన నిర్మాణ కార్మికులు పనిచేస్తూ ఉంటే వారితో సిఎం నేరుగా మాట్లాడతారని, వారి యోగక్షేమాలు తెలుసుకుని వారికి మరింత మెరుగైన సంక్షేమం అందించేందుకు కృషి చేస్తారని తెలిపారు. అనంతరం ఆత్మకూరు జిల్లా స్థాయి ఆసుపత్రిని సిఎం సందర్శించి రోగులతో మాట్లాడతారన్నారు. ప్రస్తుతం ఉన్న వంద పడకల ఆసుపత్రిని 150 పడకలకు పెంచుతూ గతంలో ఉత్తర్వులు ఇవ్వగా నేడు సిఎం అదనపు భవన నిర్మాణానికి రూ.16 కోట్లు మంజూరు చేస్తూ ఇచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ఆసుపత్రికి సంబంధించిన పూర్తిస్థాయి నివేదిక సిద్ధంగా ఉంచుకోవాలని డిఎం హెచ్‌ఒకు సూచించారు. అనంతరం ఆత్మకూరు పట్టణంలోని రవితేజ కళ్యాణ మండపం సమీపంలో ఎంపిక చేసిన ప్రయివేట్ లేఅవుట్ స్థలంలో ఏర్పాటుచేసిన ప్రజా వేదికలో సిఎం పాల్గొంటారన్నారు. చివరిగా బిసి రెసిడెన్షియల్ కళాశాల భోజన శాల సమీపంలో ఏర్పాటుచేసిన వేదిక వద్ద కార్యకర్తలతో ముఖ్యమంత్రి సమావేశమై పార్టీ బలోపేతానికి కార్యకర్తల సలహాలు సూచనలు తీసుకుంటారన్నారు. సుమారు 300మంది కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు. అనంతరం సమీపంలోని హెలి ప్యాడ్‌కు చేరుకుని విజయవాడ చేరుకుంటారని మంత్రి తెలిపారు. సీఎం హెలిప్యాడ్‌కు చేరుకున్నప్పటి నుంచి పర్యటన ముగిసేంత వరకు పరిశ్రమలు, ఎంఎస్‌ఎంఇ శాఖల మంత్రులు, జిల్లాకు చెందిన మంత్రి నారాయణ, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు సిఎం కార్యక్రమాల్లో పాల్గొంటారని మంత్రి తెలిపారు. సిఎం పర్యటించే ఆంజనేయస్వామి గుడి నుంచి రవితేజ కళ్యాణమండపం వరకు రోడ్డును పూర్తిగా మూసి వేస్తున్నామన్నారు. ప్రజావేదిక వద్దకు చేరుకునేవారు ఆత్మకూరు టౌన్‌లో నుంచి రవితేజ కళ్యాణమండపం పక్కన ఉన్న రోడ్డు ద్వారా చేరుకోవాలన్నారు. అధికారులందరూ తమ శాఖలకు సంబంధించిన నివేదికను సిద్ధం చేసుకుని ఉండాలని, ఎటువంటి పొరపాట్లు లేకుండా వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని మంత్రి సూచించారు. సమావేశంలో ఆర్‌డిఒ పావని, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, ఆర్‌అండ్‌బి ఎస్‌ఇ గంగాధర్, హౌసింగ్ పిడి వేణుగోపాల్, డిఆర్‌డిఎ పిడి నాగరాజు కుమారి, తెలుగుగంగ ఎస్‌ఇ రాధాకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ హుస్సేన్ సాహెబ్, డిఎంహెచ్‌ఒ సుజాత, ఆపురాసుపత్రి సూపరింటెండెంట్ శేషారత్నం, మెప్మా పిడి రాధాకృష్ణారెడ్డి, పరిశ్రమల శాఖ జి.ఎం. మారుతి ప్రసాద్, నియోజకవర్గ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

తలసేమియా ఆస్పత్రిలో ఆర్‌డిఒ సందర్శన

ప్రజాశక్తి-కావలి

కావలి ఆర్‌డిఒ ఎం.సన్నీ వంశీకృష్ణ సోమవారం రెడ్‌క్రాస్ తలసేమియా డేకేర్ సెంటర్‌ను సందర్శించి, రక్తం ఎక్కించుకుంటున్న ప్రకాశం జిల్లా పుల్లల చెరువు గ్రామానికి చెందిన తలసేమియా బాధిత చిన్నారులు ఏసోబు, మహేష్‌లను పరామర్శించారు. వారికి అందుతున్న వైద్యసేవల గురించి వైద్యులు డాక్టర్ రమ్య, డాక్టర్ శ్రీధర్ ఆర్‌డిఒకు వివరించారు. అనంతరం తలసేమియా బాధిత చిన్నారుల తండ్రి మరియదాసుకు మందులు, పౌష్టికాహారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తలసేమియా బాధితులు సదరం సర్టిఫికెట్ పొందితే ఆర్టీసీ దివ్యాంగులకు ఇచ్చే రాయితీ బస్సు పాసులను ఇప్పిస్తామన్నారు. రెడ్‌క్రాస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ఉచితంగా వైద్యపరీక్షలు డాక్టర్ వి.గోపి, డాక్టర్ పి.శ్రీధర్ లను ఆర్‌డిఒ వంశీకృష్ణ అభినందించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రధాని పర్యటన విజయవంతం చేద్దాం..

ప్రజాశక్తి-కావలి : అమరావతిలో మే 2వ తేదీన పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన విజయ వంతం చేద్దామని కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. మోడీ అమరావతి పర్యటన నిమిత్తం చిలకలూరిపేట ఇన్‌ఛార్జిగా కావ్యకృష్ణారెడ్డి ని తెలుగుదేశం పార్టీ నియమించింది. సోమవారం చిలకలూరిపేటకు విచ్చేసిన కావ్య క్రిష్ణారెడ్డికి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఘన స్వాగతం పలికారు. అనంతరం కూటమి నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర ప్రజల రాజధాని అమరావతికి వచ్చే ప్రధానికి పెద్దఎత్తున జనంతో స్వాగతం పలుకుదా మని, నియోజకవర్గంలోని నాయకులు చర్యలు చేపట్టేలా కృషి చేద్దామని తెలిపారు.

దళితుల భూములను ఆక్రమణ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : దళితుల భూములను ఆక్రమించి అడిగితే దౌర్జన్యం చేస్తున్నారని ఆక్రమణ దారుల నుండి మమ్ములను కాపాడాలని ఎఎస్‌పేటకు చెందిన భీమగుంట సుజాతమ్మ, పానెం చిన్నమ్మ, వారాలా సుగుణమ్మ, సోమ వరపు సువతి తెలిపారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందచేశారు. అనంతరం పత్రికా విలేకరులతో మీడియాతో మాట్లాడుతూ ఎఎస్‌పేట మండలం చిన్న అబ్బీపురం గ్రామంలో సర్వే నెంబర్ 676 లో ప్రభుత్వం 2005 లో ఒక్కొక్కరికి ఎకరా చొప్పున ప్రభుత్వం భూమిని ఇచ్చారన్నారు. అప్పటినుండి.మాభూములలో సాగుచేసు కొనుచున్నామన్నారు. మాకు పట్టాలు, పాస్ బుక్ లు ప్రభుత్వం ఇచ్చిందన్నారు. బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన తిమ్మిన రామచంద్రయ్య, పట్టాలను మార్చుకొని మా భూములను ఆక్రమించి అడిగితే మాపై దౌర్జన్యం చేస్తున్నారన్నారు. జిల్లా అధికారులు విచారణ జరిపి మా భూములను మాకు ఇప్పించాలని తెలిపారు.మా భూములను ఆక్రమించిన రామచంద్రయ్య నుండి రక్షణ కల్పించాలని తెలిపారు.

హెల్మెట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : ప్రొఫెషనల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎంఎల్ఎకు అసోసియేషన్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఎంఎల్ఎ చేతుల మీదుగా అసోసియేషన్ సభ్యులకు ఐడెంటిటీ కార్డులను పంపిణీ చేశారు. వాహన ప్రమాద సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా "హెల్మెట్"ను అందజేశారు. అసోసియేషన్ సభ్యుల కుటుంబాల్లో పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన వారికి మెమొంటోలు, గిఫ్టులు ఎంఎల్ఎ అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ అసోసియేషన్ భవన నిర్మాణానికి స్థలం చూపాలని ఎంఎల్ఎను కోరారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ జ్ఞాపకాలను తమ కెమెరాలతో బంధించి పది కాలాల పాటు నిలిపివారు ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు అని కొనియాడారు. వస్తున్న ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాన్ని పెంచుకొని ఆకర్షణీయంగా ఫోటోలు, వీడియోలు తీసే విధంగా మార్పులు చెందాలని వారికి సూచించారు. అసోసియేషన్‌కు అవసరమైన భవన నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని ఒక నెలలో చూపుతానని తెలిపారు. పార్టీలకతీతంగా ప్రతిఒక్కరూ కలిసి మెలిసి ఉండాలని వారికి సూచించారు. కార్యక్రమంలో కావలి డిఎస్‌పి పి.శ్రీధర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సునందరావు, డాక్టర్.రామస్వామి, టిడిపి నాయకులు గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, పొట్లూరు శ్రీనివాసులు, పోతుగంటి అలేఖ్య, తిరివీధి ప్రసాద్, జనసేన ఇన్‌ఛార్జ్ అళహరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

బాలకృష్ణకు అవార్డు ప్రదానంపై హర్షం

ప్రజాశక్తి-బిట్రగుంట : సినీ నటుడు, శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఢిల్లీలో పద్మ భూషణ్ అవార్డును అందుకుంటున్న సందర్భంగా కావలి టౌన్ బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షుడు భీమవరపు మధు, బోగోలు మండలం బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు ఆవుల సురేష్ విశ్వనాథరావుపేటలోని భీమవరపు మధు నివాసంలో అభిమానులతో కలిసి కేకును కట్ చేసి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బోగోలు మండలం బాలకృష్ణ ఫ్యాన్స్ సభ్యులు ఫిలిప్, అశోక్ నాయుడు, రమేష్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా ఖత్నాలు

ప్రజాశక్తి బిట్రగుంట : మండలంలోని ఇబ్రహీంపేట జామియా మసీదు పక్కన ఉన్న ఎంకె ఫంక్షన్ హాల్‌లో వడుగుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎఎంసి చైర్మన్ దేవ సుబ్రహ్మణ్యం, సున్నారావుపేట సర్పంచ్ గండూరి మంజుల పాల్గొని మాట్లాడుతూ బిఎంఆర్ యువసేన అధ్యక్షులు సమీవుల్లా గత 18 సంవత్సరాలు నుండి బిఎంఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా నిరుపేద పిల్లలకి వడుగుల కార్యక్రమలు చేస్తున్నాడని, పేదలకు అనాథలకు అభాగ్యులకు అండగా నిలుస్తున్నాడని, ఎక్కడైనా అనాథలు మృతి చెందిన వారికి అంత్యక్రియలు చేస్తూ మానవత్వం చాటుకుంటున్నాడని తెలిపారు. జర్నలిస్ట్ నవీద్, శంషుద్దీన్, డాక్టర్ రఫీ, జామియా మసీదు ముత్తవల్లి ఖాసిం, డబ్బేరు శ్రీధర్, రమేష్, అలీం, ఖలీల్, అజీమ్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కప్పరాలతిప్ప అంబేద్కర్ నగర్‌కు చెందిన వేముల శ్రీకాంత్(27) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కప్పరాళ్ల తిప్ప ఉలవపాల జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి వేముల శ్రీకాంత్ బైక్‌పై పడి ఉండడాన్ని గుర్తించిన వాహనదారులు 108కు సమాచారం అందడంతో అతన్ని కావలి ఏరియాలో హాస్పటల్ తరలించారని, అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు హాస్పిటల్ తీసుకొని వెళుతుండగా మార్గ మధ్యలో చనిపోయాడని స్థానికులు తెలిపారు. అంబేద్కర్ నగర్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

తప్పిన ప్రమాదం..

ప్రజాశక్తి-మర్రిపాడు : నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై నందవరం వద్ద రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. నెల్లూరువైపు వేగంగా వెళ్తున్న కారు అదుపు తప్పి పక్కనే ఉన్న గోడను ఢీ కొట్టింది. కారు నుజ్జునుజ్జు అయినది. ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఐదు మంది ప్రయాణిస్తుండగా ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఎస్ఐ శ్రీనివాసరావు సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

అవమానకరంగా మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీకి సంబంధించి ఎంపీటీసీగా ఉన్న తనపై బీసీ సంఘానికి చెందిన పలువురు నాలుక కోస్తామంటూ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారని, అటువంటి వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ సభ్యులు నాగరాజు సోమవారం కోవూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక స్థానిక సంస్థల ప్రజాప్రతినిధిగా గౌరవంగా బతుకుతున్న తనపై కొంతమంది బీసీ నాయకులు ప్రతిపక్ష వైసీపీ ప్రోత్సాహంతో తనను అవమానించే విధంగా అవాకులు, చవాకులు మాట్లాడారన్నారు. ఇది తనకెంతో మానసిక క్షోభకు గురి చేసిందన్నారు. ఈ విధమైన తీవ్ర ఆరోపణలు చేసిన బీసీ నాయకులపై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి శివప్రసాద్ ఆచారి, బీసీ సెల్ అధ్యక్షులు పన్నెం శివకృష్ణ, టీడీపీ నేతలు బెల్లంకొండ విజయకుమార్, నాటకరాణి వెంకట్, గోవిందు, కుమార్, శివకుమార్, శివయ్య, మాజీ సర్పంచ్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

సమ్మర్ క్యాంపు ప్రారంభం

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు శాఖా గ్రంథాలయంలో సోమవారం సమ్మర్ క్యాంప్ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో టీచర్ పి.భాస్కర్ రావు జనవిజ్ఞాన వేదిక నాయకులు, రంగారెడ్డి టీచర్, అశోక్ అక్షర కోచింగ్ సెంటర్ నిర్వాహకులు,స్కూల్ పిల్లలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జూన్ 6 తేదీ వరకు కొనసాగుతుంది.కార్యక్రమంలో లైబ్రేరియన్ సురేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

సైబర్ వలలో ఆర్ఎంపి డాక్టర్

- ఖాతా నుంచి రూ.లక్ష మాయం

ప్రజాశక్తి కోవూరు

సైబర్ వలలో చిక్కుకున్న ఓ ఆర్ఎంపి డాక్టర్ తన ఖాతాలో నుంచి రూ.లక్షను పోగొట్టుకున్న కోవూరు మండలంలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన తొట్టెంపూడి అంకయ్య ఆర్ఎంపి డాక్టర్‌గా కోవూరులో పని చేస్తున్నారు. ఆయన గోల్డ్ లోన్ కార్యాలయానికి వెళ్లివచ్చేందుకు ఫోన్‌లో ఎనో యాప్ ద్వారా చెల్లించేందుకు ఓపన్ చేశారు. ఇంతలో ఫోన్ యాప్ అప్డేట్ అడిగింది. ఆ సమయంలో మొదట రూ.40, రెండోసారి కూడా రూ.40 తరువాత రూ.20లు అంకయ్య ఖాతా నుంచి కట్ అయ్యాయి. అందుకు సంబంధించి మెసేజ్ రూపంలో ఫోన్‌కు వచ్చింది. అంకయ్య ఎన్ని వాట్సాప్ గ్రూప్ లో ఉన్నాడు. అన్ని గ్రూప్‌లకు మెసేజ్‌లు రావడం జరిగింది. వెంటనే తనఫోన్ సైబర్ నేరాళ్ళ ఉచ్చులో చిక్కుకొందని తెలుసుకొన్న అంకయ్య వెంటనే అతని ఖాతా మైపోలి సెంటర్‌లో ఉన్న ఎస్‌బిఐ ఎడిబి బ్యాంక్‌కు వెళ్లి తన ఖాతాను బ్లాక్ చేశారు. అనంతరం కోవూరు పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. అంకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాళ్ళు పలురకాలుగా మోసాలకు పల్పడుతున్నారని వారితో అప్రమత్తంగా ఉండాలని పలుమార్లు హెచ్చరిస్తున్నా. ప్రజలు మాత్రం వారి ఉచ్చులో చిక్కుకొంటున్నారన్నారు. అలాంటి తెలియని ఫోన్ నెంబర్ల నుంచి ఎటువంటి ఓటీపీలు అడిగినా.. లేదా ఫోన్‌ప్యాక్ అయిందని అడిగినా వెంటనే అప్రమత్తంగా ఉండాలన్నారు.



నివాళులర్పిస్తున్న మంత్రి ఆనం, ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి

'దామిశెట్టి'కి నివాళులు

ప్రజాశక్తి-కావలి

ఇటీవల మృతి చెందిన డిబిఎస్ కళాశాల చైర్మన్ దామిశెట్టి శ్రీనివాస నాయుడు కుటుంబ సభ్యులను గౌరవ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి, కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి, మాజీ మంత్రి వెంకట క్రిష్ణారెడ్డి సోమవారం కావలి పట్టణం 37వ వార్డులోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ముందుగా శ్రీనివాస నాయుడు చిత్రపటానికి మంత్రి, ఎంఎల్ఎ నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు లేని లోటు ఎవరూ పూడ్చలేరన్నారు. ఆయనతో తమకు రాజకీయ సంబంధాలు చాలా బలంగా నిబద్ధంగా ఉండేవని ఆయన గుర్తు చేశారు. దామిశెట్టి సతీమణి శాంతమ్మ యోగక్షేమాలు తెలుసుకొని పరామర్శించారు. కార్యక్రమంలో ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి, టిడిపి నాయకులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, పొట్లూరు శ్రీనివాసులు, స్థానిక కావలి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు యూనిఫారం

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 26మంది ఆశా కార్యకర్తలకు రెండు జతల యూనిఫారాలను వైద్యులు ఎం.శివ కల్యన, వినీత సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు విధులు నిర్వహించే సమయంలో తప్పనిసరిగా యూనిఫారం ధరించాలన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు గర్భిణులను బాలింతలను హాస్పటల్ తీసుకొని వచ్చే సమయంలో యూనిఫామ్ ఉండాలన్నారు. అనంతరం సిబ్బంది ప్రజలకు వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తల అందించాల్సిన వైద్యంపై అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య విద్యాధికారి కలసపాటి వెంకటసుబ్బయ్య, సిహెచ్ఒ సిహెచ్ శివకుమారి, ఆశ నోడల్ ఆఫీసర్ టి.అంకమ్మ, పర్యవేక్షకులు చెన్నయ్య పాల్గొన్నారు.

డిఎల్‌పిఒ తనిఖీలు

ప్రజాశక్తి - ఉదయగిరి

ఉదయగిరి గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం ఆత్మకూరు డివిజనల్ డిఎల్‌పిఒ నయూమ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. అనంతరం పంచాయతీ పరిధిలో విధులను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం మండల పరిధిలోని అప్ప సముద్రం తిరుమలపురం గ్రామ పంచాయతీలో ఇంటింటా చెత్త స్వీకరించే విధానాన్ని పరిశీలించారు. చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్ర షెడ్లను పరిశీలించి తగు సూచనలు సలహాలు చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఇన్‌ఛార్జ్ ఇఒపి ఆర్‌డి కార్యదర్శి కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను యథావిధిగా కొనసాగించాలి

- ఎంఇఒలకు అర్జీ అందజేసిన యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని జమ్మవరం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను యథావిధిగా కొనసాగించాలని యుటిఎఫ్ ఎఎస్‌పేట శాఖ స్థానిక ఎంఇఒలు జ్యోతి, సాయిప్రసాద్‌కు వినతి పూర్వక అర్జీ సమర్పించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో అనేక ప్రాథమికోన్నత పాఠశాలల గురించి తాము తెలుసుకున్న సమాచారం ప్రకారం చాలా గ్రామాలలో తక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలలు సైతం కొనసాగుతున్నాయని, కాని ఎఎస్‌పేటలోని జమ్మవరం పాఠశాలలో 1 నుండి 5వ తరగతి వరకు 60 మందికి పైగా విద్యార్థులు 6 నుండి 8వ తరగతి వరకు 62 పైగా విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుతున్నారని తెలిపారు. కావున సదరు ప్రాథమికోన్నత పాఠశాలను కొనసాగించాలని, సదరు పాఠశాలకు దగ్గరలో ఐదు కిలోమీటర్లలోపు ఒక్క హైస్కూల్ కూడా లేదని, ఈ పాఠశాలలోని విద్యార్థులు ఉన్నత పాఠశాలకు వెళ్లాలంటే సుమారు ఏడు కిలోమీటర్ల పైబడి వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. కావున దయవుంచి నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం నూతన నిర్ణయాలను సృష్టి చెప్పి, ప్రభుత్వ పాఠశాలలు పరిరక్షణలో భాగంగా సంపూర్ణ మద్దతును, సహకారాలను అందించి పాఠశాలలు యథావిధిగా కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎస్‌డి ఖాజా రహమతుల్లా, కోశాధికారి ఎస్‌డి ఫయాజ్ అలీ, వి.మల్లికార్జునరావు, విశ్రాంత ఉపాధ్యాయులు బి.ఎద్దలయ్య, బి.విజయ కుమార్, పులి.వెంకటస్వామి, మల్లె వాసుదేవరావు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అర్జీ ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

కలుషిత నీటితో ఇబ్బందులు

- సమస్యను పరిష్కరించాలని కమిషనర్‌కు సిపిఎం వినతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో లక్ష్మణరావు పల్లి, జెఆర్‌పేట, ఉలవదెబ్బ, అదేవిధంగా పట్టణంలో అన్ని ఏరియాల్లో కూడా కలుషితమైన నీరు పచ్చగా రావడం నీటిలో నురగ రావడం వాసనగా ఉండటం గత 15 రోజుల నుంచి ఆత్మకూరు పట్టణంలో వస్తున్న మంచినీరు పరిస్థితి గమనించి సోమవారం సిపిఎం ఎల్‌ఆర్‌పల్లి శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్‌ఆర్‌పల్లి సిపిఎం శాఖ కార్యదర్శి షేక్ సంధాని మాట్లాడుతూ అసలే వేసవికాలం తీవ్రమైన ఎండలన్నాయని, ఈ ఎండాకాలంలో కలుషితమైన నీరు తాగినందువల్ల అతిసారాతో టైఫాయిడ్‌తో పాటుగా కామెర్లు రోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. కావున మీరు వెంటనే స్పందించి శుభ్రమైన మంచినీటిని పట్టణ ప్రజలకు అందించాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్‌ను పరిశీలించి అక్కడ ఉండే లోపాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత పార్టీ తీసుకోవాల్సి వస్తుందని కమిషనర్‌కు వివరించారు. కార్యక్రమంలో లక్ష్మణరావుపల్లి సిపిఎం కార్యదర్శి షేక్ సంధాని, పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, వాగాల.శ్రీహరి, ఆళ్ళ హజరత్తయ్య, కృష్ణమోహన్, షేక్ కాలేషా, మొదలగు వారు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

పాలిసెట్ పరీక్షకు ఏర్పాట్లు సిద్ధం

ప్రజాశక్తి-కావలి

ఏప్రిల్ 30న జరగబోయే పాలిసెట్ పరీక్షకు అన్ని విధాలుగా ఏర్పాట్లు సన్నద్ధం చేసినట్లు కావలి పాలిటెక్నిక్ ప్రిన్సిపల్, కావలి పాలీసెట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.సుశీల్ కుమార్ ప్రియ తెలియజేశారు. మొత్తం హాజరయ్యే విద్యార్థులలో 297మంది విట్స్ ఇంజనీరింగ్ కాలేజీలోను, 299మంది గవర్నమెంట్ పాలిటెక్నిక్, రుద్రకోట కావలిలోను పరీక్ష రాసే వీలు కల్పించినట్లు ఆయన తెలియజేశారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి ఉదయం 10గంటల నుండి హాల్ టికెట్‌తో లోపలికి అనుమతిస్తారని తెలిపారు. పరీక్షా సమయం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగతుంద న్నారు. ఒక నిమిషం లేట్ అయినా పరీక్షకు అనుమతించరని కావున అభ్యర్థులందరూ కేటాయించిన సెంటర్‌కు ముందుగా చేరుకుని పాలిసెట్ పరీక్ష నిరాటంకంగా కొనసాగించి దిగ్విజయంగా పూర్తి చేయాలని కోరారు. జిల్లా ఉన్నతాధికారుల సమన్వయంతో పరీక్షకు ఏర్పాట్లు చేశామన్నారు.

భూసార పరీక్షలపై అవగాహన

ప్రజాశక్తి-వరికుంటపాడు

వరికుంటపాడు మండలంలోని తిమ్మారెడ్డిపల్లి రైతు సేవా కేంద్రంలో సోమవారం భూసార పరీక్షల ఆవశ్యకత, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రవికుమార్ మాట్లాడుతూ 2025-26 సంవత్సరంకు గానూ మండలంలోని రైతులకు 560 మట్టి నమూనా పరీక్షలు ఉచితంగా చేసి ఫలితాలను కార్డు రూపంలో అందించబడునని తెలిపారు. రైతులు ఈ ఫలితాల ఆధారంగా ఎరువులు యాజమాన్యం చేసుకుంటే అధిక ఎరువుల వినియోగాన్ని నియంత్రించడంతోపాటు భూ కాలుష్యాన్ని తగ్గించి మట్టిలో ఉండే సూక్ష్మ జీవులను రక్షించుకోవచ్చన్నారు. అదేవిధంగా పంటలలో పురుగులు, తెగుళ్ల బెడద తగ్గించుకునేందుకు పంట మార్పిడితో ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని సూచించారు. 50శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. ఒక కేజీ జీలుగ విత్తనాల పూర్తి ధర రూ.123, కేజీ జనుము విత్తనాలు రూ.109, కేజీ పిల్లి పెసర విత్తనాలు రూ.180 కాగా 50 శాతం సబ్సిడీ పోను పది కేజీల జీలుగల సంచి రూ.615, పది కేజీల జనుముల సంచి రూ.545, ఎనిమిది కేజీల పిల్లి పెసర విత్తనాలను రూ.720కి పొందడానికి రైతు సేవా కేంద్రాలలో నగదు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తిమ్మారెడ్డిపల్లి వ్యవసాయ సహాయకులు వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొని మట్టి నమూనా సేకరించారు.

శిక్షణ తరగతులను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి అనంతసాగరం

పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించిన దృష్ట్యా గ్రంథాలయాల్లో వేసవి శిక్షణ తరగతులు నిర్వహించడం విద్యార్థులపై ప్రభుత్వానికి గల చిత్తశుద్ధికి నిదర్శనమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి.లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గ్రంథాలయం లో సోమవారం ప్రారంభమైన వేసవిజ్ఞాన తరగతులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని సరస్వతీ దేవి చిత్రపటానికి పూలమాలవేసి ప్రారంభించారు. తరగతి పుస్తకాలతో పాటు గ్రంథాలయ పుస్తకాలను పఠనం చేయడం వల్ల మేథో శక్తితో పాటు సజనాత్మకతను పెంపొందించుకోవచ్చని సూచించారు. గ్రంథ బాండగారి వేసవి విజ్ఞాన తరగతుల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో సిఆర్‌పిలు మహబూబ్ బాషా, ఖాజామస్తాన్, యువ ఇంజనీర్ మెట్టుకూరు మనోజ్‌రెడ్డి, వ్యాపార వేత్త జియావుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

వేసవికాల విపత్తులపై అప్రమత్తంగా ఉండాలని ఆర్‌డిఒ ఎం.సన్నీ వంశీకృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం ఆర్‌డిఒ కార్యాలయంలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎండలో తిరుగకూడడని, తలపై టోపీ, లేదా తువ్వాలు ధరించి బయటకు రావాలన్నారు. వడదెబ్బపై అవగాహన కలిగించేందుకు రెడ్‌క్రాస్ ద్వారా దృష్ట్యా శ్రవణ వాట్సాప్ క్లిప్పింగ్‌ను ప్రత్యేకంగా తయారుచేసి అన్ని గ్రూపులకు పంపుతున్నామన్నారు. మే లో తుఫానులు, అకాలవర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్‌డిఒ పేర్కొన్నారు. రెడ్‌క్రాస్ ద్వారా ఇప్పటికే ఆర్‌డిఒ బస్టాండ్‌లో ఒక చలివేంద్రం నిర్వహిస్తున్నామని, వివిధ పనులపై ఆర్‌డిఒ కార్యాలయానికి వచ్చేవారి కోసం ఈరోజు మరో చలివేంద్రాన్ని ప్రారంభించామని వివరించారు. ఈ సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి, కావలి రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, చైర్మన్ డి.రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, పాలకమండలి సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, బీదా లక్ష్మనంద, నల్లిపోగు ప్రణీత్, బెజవాడ ప్రసన్నకుమార్, డాక్టర్ రమ్య, సిహెచ్.కల్లయ్య పాల్గొన్నారు.

30న విఆర్‌ఎల నిరసన

ప్రజాశక్తి-ఉదయగిరి : గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యల పరిష్కారం కోసం 30న నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తహశీల్దార్ ఎం.సుభద్రకు విఆర్‌ఎ సంఘ అధ్యక్షులు దుర్గయ్య వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థ ఏర్పడిన నాటి నుంచి చాలీచాలని జీతాలతో ముందుకు సాగుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విఆర్‌ఎలకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వేతనంతో పాటు డిఎను అందజేయాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారంకు 30న నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో విఆర్‌ఎలు అరబ్ శ్రీనివాసులు, షేక్ హజరత్ రావు, పిచ్చయ్య, లక్ష్మమ్మ, అంజమ్మ, హుస్సేన్ భాషా, శ్రీనివాసులు, లింగయ్య, వెంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, KHADEER KHADER AHMED KHAN (Old name), Resident of D.No.21-3-22, Bondili Street, Janda Street, Nellore - 524001, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as

KHADER AHMED KHAN K

(New name & D.O.B: 01/11/1996) S/o.KHADEER AHMED KHAN.

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE, AT :: SANGAREDDY
O.S NO. 454 OF 2022

Between:
Paride Lalitha & others
...Petitioners/Plaintiffs
AND
Palle Kistaiah & others
...Respondents / Defendants

To
1. Nallagatia Swamydas S/o. N. Bhushanam, R/o. Kranthi Nilayam, Kokilampadu Road, Thiruvar, Krishana Dist.
2. Gagan Reddy S/o. PVN Vidvakar Reddy, R/o. Dhanalakshmipura, Gullapalem post, Nellore, A.P.
3. Kasunuri Nagul Meera S/o. K. Roshaiah, R/o.H.No.14-13-12/3, Hanumanpet, Vijayawada, Krishna Dist.
4. Dastagiri Kasunuri S/o. .K.Roshaiah, R/o.H.No.14-13-12, Kutumbarao street, Hanumanpet, Vijayawada, Krishna Dist.
5. Kasunuri Sardar Moulali S/o. Kasu nuri Nagul Meera, R/o.H. No.4-42-64/4,Gulam Mohiuddin nagar, Chuttugunta, Vijayawada, Krishna Dist.

... Respondents / Defendants No. 15, 16, 19, 21, 24

NOTICE

Take notice that Petitioners/plaintiffs filed the above suit for partition and separate against the respondents/defendants before the said Hon'ble I Addl. Junior civil Judge at Sangareddy in O.S. No. 454 of 2022 and also filed an I.A.No. 205 of 2022 in O.S.No.454/2022 the case is posted on: 09-05-2025 for your appearance before the said court on the said date at 10.30 a.m. if you fails to appear on the said date and time before the said court the case will be decided as per law.

// BY ORDER OF THE COURT //
KHAJA ARSHADUDDIN
Advocate
Sangareddy.
Cell:9390049627